గాంధిజీ శతకము.

గ్రంథకర్త:

సద్బ్రహ్మశ్రీ దుగ్గిరాల రాఘవచంద్రయ్యశాస్త్రిగారు.

ప్రకాశకులు:

రాధాకృష్ణ అండు కంపెనీ,

బెజవాడ.

గాంధిజీ శతకము.

గ్రంథకర్తలు:

సద్బ్రహ్మశ్రీ దుగ్గిరాల రాఘవచంద్రయ్య సచ్ఛాస్త్రిగారు.

ప్రకాశకులు:

రాధాకృష్ణ అండు కంపెనీ,

బెజవాడ.

బెజవాడ

రాధాకృష్ణ ముద్రాక్షరశాలలో ముద్రింపఁబడినది.

1941

వెల రు. 0—5—0

పీఠిక.

"గాంధిజీ" మహోత్తమకార్యములను సర్వజనులకుఁ దెలియు మృదుమధురశైలిలో పద్యరూపముగా వెల్లడించుట మంచిదని మిత్రులు సూచించిరి. దానికి ఫలముగా ఈకృతిని రచించితిని. కాని యీ లోకోత్తరపురుషుని విశ్వవ్యాప్త మహోత్తమమూర్తిని సమగ్రముగాఁ బ్రదర్శించుట కీ చిన్న కృతి యెంత!. చంద్రునకు ఒక నూలుపోగు! కదా?.

బాలబాలికలకు క్లిష్టత లేకుండుటకు సంధిని పెక్కుచోట్ల విడిచితిని. పండితులు క్షమింతురుగాక!.

సద్బ్రాహ్మణాశ్రమము
బెజవాడ.
1—9—1941.

దుగ్గిరాల రాఘవచంద్రయ్య
సచ్ఛాస్త్రి.



గాంధిజీ శతకము.

— భారత దేశ సేవ —

శా॥ స్వాతంత్ర్యంబు తొలంగఁ దేజమది స
ర్వమ్మున్ నశింపంగఁ దా
నేత్రోవంగనలేక చిక్కి శవమై యెం
తే విహీనస్థితిన్
హా! తండ్రీ! నను గావవేయనుచు దీ
నాలాపయై దైవమున్
చేతుల్మోడిచి మ్రొక్కి భారతిని ర
క్షింపంగదే గాంధిజీ!.

ఉ॥ కొడుకులయందుఁ బెద్ద విల
కోటులుగాఁగల మర్త్యులందు నొ
క్కఁడు నిను బోలఁజాలఁడు జ
గమ్మున భారతి నిల్పనెంచి నీ
శుఁడు నినుబంపెనన్ననుడి
సూరులు భారతమందు నెల్లెడన్
గడుముద మొప్ప నాడుదురు
కావవె భారతి నీవు గాంధిజీ!. 2

శా॥ "ప్రాచీనమ్మగు కీర్తియున్ విభవముం
బాడాయె లోకమ్ములో
నేచోటన్ గడు వంచనల్ గలిగె ని
స్సీ! యింక మోమెత్తి నే
నేచక్కిన్ భువి సాటిదేశముల నీ
క్షింతున్ శవాకారనై
హా! చక్రీ!" యని యేడ్చు భారతికి ది
క్కై మన్నువిమా గాంధిజీ!. 3

ఉ॥ "కోటుల పుత్రికల్ తినుట
కుం లవమైనను లేక నేఁడు ము
ప్పూటల కొక్కపూట లఘు
భోజనముం బొనరింతురక్కటా!
కూటికిలేక కుందెదరు
కోట్లజనమ్ముల నేలువారలీ
వేటికి రక్ష సేయరు!" వని
యేడ్చెడి భారతిఁ బ్రోవు గాంధిజీ!. 4

ఉ॥ "గుడ్డలు తాల్ప నేరకయుఁ
కూటికి గంజిని పొందలేకయుం
మడ్డితనమ్మె మైమునువు
మన్న జనమ్ములు నేఁడు భూమిలో
దొడ్డతనమ్మె రాజతయుఁ
దొరపుఁ దేజము నందె; నక్కటా!
బిడ్డలకింత చేటె?" యని
వేఁడెడి భారతిఁ బ్రోవు గాంధిజీ!. 5

హరిజన సేవ

ఉ॥ భారతభూమి కెంతయును
బాడియుఁ బంటయునిచ్చి సౌఖ్యముల్
గూరుచువారి నంటుకొనఁ
గూడని పంచములంచు దగ్గఱన్
జేరఁగనీక బాధలు ర
చించెడి యక్కృతి తప్పటంచు నే
ర్పార వచించి మాన్పి యశ
మందితి వెంతయు నీవు గాంధిజీ!. 6

ఉ॥ పంచములంచుఁ బిల్చుటది
పాపమటంచును బల్కి యెంతయు
న్మంచితనమ్ముతో హరిజ
నమ్ములు నాఁజనుపేరు నిచ్చి ధ
ర్మాంచితరీతి హైందవుల
యాదరణమ్మును బొందఁ జేసి ర
క్షించితి కోట్ల సజ్జనుల
నెల్లరు మెచ్చఁగ నీవు గాంధిజీ!. 7

ఉ॥ "పిల్లుల నంటుచుండ్రు మతి
ప్రేముడి నెద్దుల నంటుచుండ్రు మ
మ్మెల్లర మాలమాదిగ లి
సీ! తొలఁగుండని తోలుచుండురీ
యెల్లని కార్యముల్ విడువుఁ
డో!" యను పూజ్యులు పంచమాహ్వయుల్
చల్లని నీదు నేతలకు
సంబరమందిరి నేఁడు గాంధిజీ!. 8

ఉ॥ "గ్రామము చెంత కేసియును
రాదగరందురు మమ్ము నక్కటా!
యేమి రచించినట్టి దోస
గేమొకో! తన్నకుమారులందు మ
మ్మీమెయి చూడ ధర్మమొకో?
యీశ్వర!" యంచను పంచమాఖ్యులన్
బ్రేమను రక్షసేసితడుఁ
బేరిమి కూర్పితివౌర! గాంధిజీ!. 9

చం॥ "హరిజనులన్న మానవులు
నాదురు బిడ్డలు నాకు; నేల దు
ర్భరమును నింద్యమౌ గతిని
వారల నక్కట గ్రామదూరులన్
నెఱపుదు?" రంచు నీశుఁడు గ
ణింపఁగ రాని విచారమందుటన్
సరసత నిల్పఁ జాలితివి
సజ్జనమౌళివి కాదె? గాంధిజీ!. 10

ఉ॥ "ఏ మును దేవు బిడ్డలమె
యేటికి గుళ్ళకు బోవనీరొకో!
గోమునఁబోయి మ్రొక్కి కల
కుందులనెల్లను విప్పిచెప్పి "యో
స్వామి! మమున్ మహాపదలఁ
బడ్డ జనమ్ముల రక్షసల్పుమం
చేమును కోరరాదె?" యను
నేడ్పులు వాపితివౌర! గాంధిజీ. 11

చం॥ "కొడుకులయందుఁ గష్టములఁ
గుందెడివారలె తండ్రి ప్రేమమొ
ప్పడుఁ గడుఁజూఱఁగొండ్రుగద?
భూస్థలి నెందునులేని రీతి నీ
వ[illegible]వృన పంచమాళిమము
వాకొనరాని యనేక బాధలన్
గుదుపుదె? దేవ"! య[illegible] జనులఁ
గూరిమిఁ బ్రోచితివౌర! గాంధిజీ!. 12

ఉ॥ "ఆపదఁగుందు పుత్త్రుల ద
యామతిఁబ్రోతురు తండ్రులెందు మా
పాపమిదేమి? కట్టుటకు
బట్టలు తింటకుఁ గూడులేని మ
మ్మోపరమేశ! నీదు గుడి
యొద్దకుఁ బోవఁగ నీవట"ంచు నం
తాపముచెందు పంచముల
బాధలు పాపితివౌర! గాంధిజీ!. 13

చం॥ ఇరువదియొక్కనాళ్లు తప
మ్మెల్ల జగమ్ములు మెచ్చఁజేసిఁ యా
హారిజనులగ్రవర్ణముల
యంతటివారలయన్న సత్యమున్
గఱపితివెల్ల భారతికి
గల్గెను మోదము హైందవాళికిన్
నెఱపితివెంతో మేలు మహి
నిల్చితి హైందవజాతి గాంధిజీ!. 14

ఉ॥ నీ తపఫున్ ఫలమ్మునను నేఁడు హి
మాచలసేతుమధ్య ఫున్
భూతలమెల్ల పంచముల
పూజ్యులనట్లును మిత్రులట్లుగా
చూతురు హైందవుల్ మఱియు
చోద్యము పంచమసేవ గౌరవం
బై తనరెన్ సవర్ణులకు
నారయ నీతప మెంతో! గాంధిజీ!. 15

9

—• త్రావుఁడు •—

ఉ॥ త్రావుడు పాపమన్న నుడి
తప్పి దినమ్మును త్రావి సంపదల్
పోవఁగ దేహపాటవము
పోవఁగ నిల్లును నొళ్లు నాశమై
చేవతొఱంగి దీనులయి
చింతిలు వారలఁ ద్రావకుండ స
ద్భావము వ్యాప్తిచేసితివి
భారతభూమిని నేఁడు గాంధిజీ!. 16

మ॥ తమ సంతానము ధర్మపత్నియు కడున్
దర్షమ్ముతో నిత్యమున్
దమ సంపాదనమంది జీవనము వా
త్సల్యమ్ముమై చేయుచుం
డ మహాపాపుల చెల్మిఁ ద్రాగుడులపా
లై తొంటి సౌభాగ్య సౌ
ఖ్యములేగన్ గడుఁ గుందువారలకు ర
క్షన్ గూర్చితో గాంధిజీ!. 17

ఉ॥ కోటుల పంచమాహ్వయులు
కూటికిలేక కృశించుచున్ గడున్
జేటులు చెందఁ గారణము
ఛీ! యని యెల్లరు నాఁడు త్రోవుఁడున్
గాటపుఁ బ్రేమతో వదలఁ
గా మదిఁబూనక సల్పుచుంటయున్
మాటను నేర్పి త్రోగుఁడును
మానిపినాఁడవు గాదె? గాంధిజీ!. 18

ఉ॥ గొప్పకులమ్ము వారమని
గొంతుక పెంచి వచించువారిలో
నిప్పటి పాపకాలమున
నెందఱో త్రోవుదురన్న సత్యమున్
జెప్పి తొలంగఁ జేసి కడు
శ్రీకులఁ జేసిన ధర్మరాజ! మే
మెప్పగిదిన్ నినున్ మఱతు?
మేరును సాటియె నీకు? గాంధిజీ!. 19

ఉ॥ త్రావుడుచేత చౌర్యమున

ధార్మికవృత్తియు ఘోరహత్యలున్

భూవలయమ్మునన్ బ్రబలు

మున్నును నేఁడును భారతావనిన్

ద్రావుడు పాపమౌట నవి

తక్కుడైనను నేఁడు హెచ్చెఁగా?

నీవది త్రుంపఁగల్గితివి

నీ మహిమమ్మున నౌర! గాంధిజీ!. 20

ఉ॥ కల్లుగలట్టి తాళులను

ఖండనమున్ బొనరించి దేశపుం

జల్లదనమ్ము నిల్పఁడని

చోటి జనమ్ములు త్రావకుండఁగా

పిల్లుగ భారతావనిని

పెద్దలచేఁ బలుకంగఁజేసి నీ

చల్లని యేలికన్నిలుపఁ

జాలితి త్రాగుడు నౌర! గాంధిజీ. 21

దృష్టిదోషము

ఉ॥ భోజనవేళఁ జూచిన నె
బొందును పాపమటన్న భ్రాంతి హిం
దూ జను లీశు బిడ్డలను
దూరముగాఁగను బొండటంచు న
వ్యాజముగాఁగఁ ద్రోలుట య
నర్హమటంచును దృష్టిదోష మో
భూజనులార! మానుఁడని
బోధనచేసితివార! గాంధిజీ!

మ॥ తమ వర్ణమ్ముల వారిలోఁ గులటలున్
దౌర్జన్యమూర్తుల్ దురు
ద్యమ జీవుల్ హతకాళులున్ కుదుపులం
దర్షమ్ముతోఁ జూడఁగా
నమలత్వమ్ము చెలంగు; నన్యులు పవి
త్రాత్మల్ కలారయ్యు దూ
రముగాఁ ద్యాజ్యులెయున్ నుడిన్ నిలిపితౌ
రా! నీవెకా! గాంధిజీ!

— స్పర్శ దోషము —

చం॥ హయముల గోవులం దినము
నంటుదు రయ్యది పాపమన్న యూ
భయమది యగ్రివర్ణముల
వారికి లేశము లేదు పూజ్యజ
న్మయగు మనుష్య భోజనము
నంగనరాని విసీచుఁగాఁ జే
సి యిటులు కుందఁజేయుటకెఁ
జెల్లదయంటివి మేలు! గాంధిజీ!. 24

మ॥ తమ వర్ణమ్మునన్పొప్పు స్వైరిణుల చెం
తఁగ మెక్కఁదప్పంచు నెం
చమియుఁగ, సజ్జనులం గులమ్మునన నీ
చత్వమ్ము వారైతి రం
చు మహాపాపులనట్లు భోజనములఁ
జోటీమియుం బాపమం
చు మహాత్మా! నిజముఁగ వచించి కడు మె
చ్చుంగంటివా! గాంధిజీ! 25

ఉ॥ పప్పును గూరగాయలును
పాలును బియ్యము నిచ్చు పూజ్యులం
దప్పళమందఁగా దగని
త్యాజ్యులఁ జేతయు హత్య సేయునా
తప్పడువారినేని తమ
దగ్గఱఁ జేరిచి యారగించుటల్
తప్పని నచ్చఁ జెప్పితివి
ధన్యుఁడవారయ నీవు గాంధిజీ! 26

చం॥ కులమునఁ బుట్టుటొక్కటియ
గొప్పతనమ్ము స్వవర్ణజాతలా
కులటలకంటె ధర్మగుణ
కోవిదులై తగునట్టి యన్య వ
ర్ణులు కడు తక్కువన్న నుడి
రూఢిగ తప్పనిచెప్పి యెల్లవా
రలు నొక పంక్తిలోఁ గుడువ
రాదను టొప్పదయంటి గాంధిజీ! 27

— సర్వసమత్వము —

చం॥ గొనముల మంచియుం జెడుగు
గొంచెమయేనియు నెంచకక్కటా
జననమదొండె పూజ్యతకు
స్థానమటంచును జెప్పెనెంతొ త
ప్పని గుణి దుష్కులమ్ము గలఁ
డైనను పూజ్యుఁడ; పూజలంద దు
ర్జనుఁడు తగండు పూజ్యకుల
సంభవుడేనియు నంటి గాంధిజీ!. 28

చం॥ "గొనమది లేక సత్కులము
కొంచెమయేనియు మేలు కూర్చునే?
కనులకు సొంపులంగురియు
గల్గిన రెల్లది పంటలేమిచే
జనముల మన్ననంబడయఁ
జాలెనె? దుర్గుణియెంతొ సత్కుల
మ్మున జనియించియుఁ మహిమ
పొందడ"యంటివి గాదె? గాంధిజీ!. 29

అహింస

చం॥ పరులు నినున్ వధించుటకు
పైఁబడినన్ లవమేని కోపమున్
ద్వరయును పొందకే విమల
ధర్మపథమ్మును ప్రేమ మార్గమున్
దొఱఁగక శాంతితోలవము
దూషణసల్పక మేలు దారికిన్
తిరుగఁగఁ జేఁత మేలని వి
ధించితి ధర్మము మాకు గాంధిజీ!. 30

ఉ॥ చంపెడువాని నేనియును
సత్య మహింసయునూని క్రోధముం
జంపి దయార్ద్రబుద్ధిఁ గడుఁ
జక్కని త్రోవకుఁ ద్రిప్పుడన్న నీ
సొంపగుధర్మమున్ నెఱపు
సూరులు లోకమునందు నుందురే?
చంపకమాధురిం గనఁగఁ
జాలునె వానరమెందు? గాంధిజీ!. 31

ఉ॥ లక్షల, కోట్లఁ జంపగఁ బ
లమ్ములతోఁ జనుదెంచినట్టి యా
రాక్షసులేనియున్ బహుళ
రమ్యగుణమ్ముగు నా యహింసచే
శిక్షితులౌచు సౌమ్యతను
చెందుదురీప్సిత సిద్ధికూర్తురం
చక్షయ ధర్మముంగఱపి
తౌర! మహాత్ముఁడవీవు గాంధిజీ!. 32

ఉ॥ నీదు నహింసలోఁ గలుగు
నిర్మలధర్మముగాంచి ప్రాజ్ఞుల
వ్వాదపు సారముందెలిసి
వహ్వారెయంచు నుతింతురికాని ల
క్ష్మిదయితుండవైన నది
చేయుటకష్టము నీదుశాంతపున్
వాదము నాచరింపఁగల
వారలు నుందురెయెందు? గాంధిజీ!. 33

ఉ॥ కొట్టిన కొట్టగాదగదు
క్రూరత మొట్టిన మొట్టరాదు తర్
దిట్టిన దిట్టరాదు మఱి
దేవునిఁజూచిన రీతి శత్రువుఁ
బిట్టగు ప్రేమతోఁ గనుచు
మెచ్చ జగమ్ములు మంచిదారిలోఁ
బెట్టుట శాంతుధర్మమని
వేమఱు జెప్పితి మేలు! గాంధిజీ!. 34

మ॥ మును ప్రహ్లాదుఁడు తండ్రిహింసలను నో
ర్పున్ మేల్మియౌ బుద్ధియున్
బూనరం దాలిచి మానసమ్మునను తా
నొక్కింతయుం గ్రోధముం
గనకే కొట్టిన దిట్టినం విసము త్రా
గం జేసినన్ వహ్నిఁ జే
ర్చిన నోర్చె న్మఱి నీవ యోర్చితివి యే
రీ యన్యు లో గాంధిజీ!. 35

ఉ॥ "యేస"ను పుణ్యపూరుషుఁడ
యెంతయు శత్రులు క్రూరచిత్తులై
చేసిన ఘోరబాధలను
చింతిలకోరిచి "దేవదేవ! యీ
చేసిన కీడులన్ మఱవు
శిక్షయొనర్పకు" మంచు వేఁడె లే
రాసరి నీవుతక్క జగ
మందొకరుండును నెందు గాంధిజీ!. 36

— పితృమాతృభక్తి —

చం॥ పినతనమందె తండ్రికిని
ప్రేమమిడి సేవను జేయుచుంటె నూ
లును విడువఁగ వేగము క
డుంగడు హెచ్చఁగ నింటి కేగి నీ
జనకుని కెంతొ సేవ కడు
సమ్మతిఁ జేసి జగమ్ము వారలె
ల్లను తలిదండ్రులం గొలువ
లక్ష్యము చూపితిఁ గాదె? గాంధిజీ!. 37

ఉ॥ తల్లివ్రతమ్ము * సేయు నెడ
ధర్మమతింబనిపూని మబ్బులో
నెల్లదినమ్ముడాగినది
నేశుఁడు వెల్వడు వేళఁజూచి నీ
తల్లికిఁజెప్పి యామెకు ము
దమ్మొనరించితి వెన్నొనాళ్ళు నీ
వెల్లరుమెచ్చ బాల్యమున
నెంతటి పూజ్యుఁడవౌర! గాంధిజీ!. 38

ఉ॥ తల్లిని దండ్రినిం గొలుచు
ధర్మము నేఁడు కృశించుచుండ నీ
వెల్లపుడద్ది సల్పితెవ
రీడు? విదేశము పోవువేళ నీ
తల్లికి మద్య మాంసములు
తాఁకనటంచును జెప్పి దానినిం
జెల్లఁగఁజేసినాఁడవటు
చేయఁగ నెవ్వఁడు నేర్చు? గాంధిజీ!. 39

తల్లిగారు చాతుర్మాస్య వ్రతము చేసెడిది. సూర్యుఁడు మబ్బులనుండి వెలికివచ్చినప్పుడు ప్రదక్షిణము చేసి భుజింపవలయును. సూర్యుఁడు కన్పడని రోజులలో ఆమె భుజించెడిదికాదు.

ఉ॥ తల్లిని దండ్రిఁ గావడిని
దాలిచి దేశములందు ద్రిప్పుచుం
బెల్లుగ గొల్చు నా *శ్రవణుఁ
బ్రీతిగ జీవితమెల్లవీడ కే
యుల్లమునందు గొల్తువట
యుత్తమ భక్తిని తల్లిదండ్రులం
ఎల్లరు నట్టిభక్తిఁగన
నెంచుచు పూజ్యుడవౌర! గాంధిజీ!. 40

—♦ హిందూ మహమ్మదీయ మైత్రి ♦—

ఉ॥ హిందువులున్ మహమ్మదు భ
జించెడువారును నన్నదమ్ములీ
చందమెఱింగి సోదరుల
చేడ్పాన నూళ్లను భేద బుద్ధి లే
కెందును నొక్కటౌచు వసి
యించుచు నుండుఁడు పోరుచుండినం
బొందుదు రిర్వురున్ జెడుగు
పో!" యని చెప్పితివేలు గాంధిజీ!. 41

* శ్రవణుఁడు వృద్ధులగు తలిదండ్రులను కావడిలో మోసికొని సర్వ సేవలు చేయుచు తీర్థయాత్రలు చేయించెను.

మ॥ ఒక గ్రామంబున రెండు నామములతో
నున్నట్టి మీరెండు మై
త్రికదుర్ హెచ్చుగఁ బూనఁగావలదె? వి
ద్వేషంబు నందంగ మే
లోకో? యిండ్లగ్నికి పాలుగాఁ దురకఁ జే
టొందించి హిందూజనుర్
సుకమందంగను జేయ నేర్చెనె?" యటం
చుం జెప్పితో! గాంధిజీ!. 42

ఉ॥ ఎండయు వానయున్ గలవు
హెచ్చగుపంటలు నొక్క రీతిగా
నుండును హిందు ముస్లిముల
కొక్కటనుండెడి వారలందు వే
ఱుండునోకో? మతంబునకు
నొక్కక తీరుగ సోకుచుండునే?
కందు హితుల్ మిముంగని జ
గత్పతి మెచ్చెడు నంటి గాంధిజీ!. 43

ప్రజా సేవ

శా॥ పాకీదొడ్లను బాగుచేసితివి భూ
పానీకముల్ మెచ్చఁగా
నేకాలమ్మున నేరునున్ వినని యు
ట్లీవార! రాజ్యాంగవున్
నౌకన్ దిప్పితి వెల్ల రాజ్యవిదు లౌ
రా! యంచు కీర్తింప నీ
కీ కాలమ్మున నెందు నీడుగలరే?
యీ సేవలన్ గాంధిజీ!. 44

చం॥ ధనమది కుప్పతెప్పలుగ
దగ్గఱకున్ జనుదెంచినప్పు వ
ద్దని తన పొట్టకై కొనక
తాజనియించిన దేశమాత కె
ల్లను త్యాజియింపఁజాలితివి
లచ్చినిగోరని మానవుండు భూ
మిని నొరుఁడున్నె? త్యాగమున
మిన్నవుకాదొకో నీవు? గాంధిజీ!. 45

ఉ॥ బీదలఁ గూలివారలను
బ్రేమను జేర్చుచువారి నెంతయో
యాదరబుద్ధి నెల్లపుడు
నారయుచుండుట నాఫ్రికాస్థలిన్
"బీదలబంధు" వంచు నిను
బేర్కొని యార్తుల రక్షణార్థమై
కాదె నినున్ సృజించెను జ
గత్పతి భూతలమందు? గాంధిజీ!. 46

శా॥ చంపారణ్యమునందు రైతులను భూ
స్వాముల్ మహాబాధలన్
ముంపంబూనఁగఁ గావవేయనుచు మి
మ్ముంగోర రక్షార్థివై
"చంపారన్" స్థలి కేగి భూమిపుల శి
క్షాదక్షతంగెల్చి ర
క్షింపఁజాలితిగాదె లక్షలను నీ
కేరీడౌకో గాంధిజీ!. 47

మ॥ తలపన్ను౯ విధియింప నాఫ్రికను ల
త్యంతంబు దుఃఖాత్ములై
ఇల నెవ్వారలు రక్షసేతురని యెం
తేనెంచి నిౕ వేడఁగా
బలవద్భూపు నెదిర్చి గెల్చితివికా?
పన్నుం దొలంగించి? నీ
కిల నెవ్వారలుసాటి? యీశు సరి నీ
నే యందురిసూ గాంధిజీ!. 48

—♦ క్షమ ♦—

మ॥ ప్రజలెల్లందను గౌరవమ్మునఁగన౯
బారిష్టరై యెంతయు౯
విజయమ్మొచ్చగ సంపదల్ చెలఁగఁగా
వెల్గొందుకాలాన నీ
చజనుండొక్కరుఁ డాఫ్రికాను గుణ మెం
చక౯ లేక నిౕ దన్న నో
ర్చి జగత్కీర్తినిగంటి శక్తుడవయై
శిక్షింపకే గాంధిజీ!. 49

చ॥ సకల జగమ్ము నీదగు ప్ర
శస్తపు ధర్మముగాంచి భక్తితో
"సకలుష దైవరూపుఁడు మ
హాత్ముఁడు గాంధిజి తా "నహింస" యు
న్నకృతిని తల్లిభారతి హా
నర్చిన పున్నెముచే సృజించె వే
ఱొక తలమందు పుట్టఁగల
దొక్కొ యి"దంచు నుతింతుర గాంధిజీ!. 50

ఉ॥ చాకలి మంగలుల్ సలుపు
సర్వవిధమ్ముల సేవలున్ గదున్
శ్రీ కలవాడవయ్యును ర
చింపఁగ జంకక చేసికొంచు దో
పైకపరుల్ హసించునపు
"డార్యుఁడు వీనినిఁ జేయ నీచుఁడో
నే కడు ధర్మియయ్యును? ని
సీ! యని చెల్లవ"యంటి గాంధిజీ!. 51

చం॥ మతములవెల్ల నొక్కటను
మాన్యపుభావముఁదాల్చి యెంతో స
మ్మతి తనరంగ క్రైస్తవుల
మంచిని, ముస్లిములందు నొప్పు మం
చితనముఁజేర్చి హిందువులఁ
జేరిన చెడ్డలు తుంచివైచి స
న్మతముల సారముల్ నిలుపఁ
జాలితి వర్తనమందు గాంధిజీ!. 52

ఉ॥ పంచములన్న పేరిడుచు
పాపమెఱుంగని మర్త్యకోటులన్
వంచనతో స్పృశింపఁదగు
వారలుకారని చెప్పుటద్ది కా
వించెఁగళంక ముత్తమపు
వేదమతమ్మునకంచుఁ దెల్పి త
ప్పించితివా మతమ్మున జ
నించిన మచ్చను నీవు గాంధిజీ!. 53

సంఘసంస్కారము

చం॥ చినతనమందె పెండిలిని
చేయుట దోషమటంచుఁ జెప్పి క
న్నె నెనిమిదేండ్లయుష్ట వరు
నిం జతగూర్చుట మేలటన్న బు
ద్ధిని విడుఁడయ్య హైందవులు
దిద్దుకొనుండది చెడ్డకార్య మం
చును వచియించి మేలుగతిఁ
జూపితివెల్లరుమెచ్చ గాంధిజీ!. 54

ఉ॥ పెండిలివేళ విందులకు
వేడ్కలకున్ గడు ఖర్చుసేయుటల్
దండుగ వాని మానుటది
ధర్మమటంచు ఋణమ్ముచేయుచో
మొండగు నాస్తి నాశమయి
మీదనుగీడు జనించుగాన మీ
పెండిలులన్ మితవ్యయము
పేరిమిఁ జల్పుఁడయంటి గాంధిజీ!. 55

—♦ స్వ రా జ్య ప్ర దా న ము ♦—

ఉ॥ శీతనగమ్మునుండి యల
సేతువుదాఁకను వ్యాప్తమైన క్షో
ణీతలమెల్లనుం దిరిగి
నీ వనిశమ్మును బోధచేసి ని
ద్రాతురులట్టు లజ్ఞులయి
రాజ్యము నేలఁగ కోర్కెలేని యీ
జాతికి సత్ప్రబోధమును
జల్పవె తేజముగల్గ గాంధిజీ!. 56

ఉ॥ భారతికిన్ స్వరాజ్యమది
వచ్చుటకై పడరాని పాటులం
గోరి వహించి చీఁకటిని
గుందుచునుండిన యార్యభూమి వి
స్తార కళాసుశోభితము
చల్పి స్వరాజ్య పదమ్ము నందఁగాఁ
జేరిచితీవు నీ సలుపు
సేవల నెన్నఁదరంబె గాంధిజీ!. 57

చం॥ మతములు సర్వముం జదివి
మాన్యగుణమ్ములు స్వీకరించి యు
న్మతియది వేదపూర్ణ మతము
నన్నిలుపంగను నేర్చినాఁడ వె
ట్టి తటిని వేఱుత్రోవలు న
టింపవు పూనవు; వేదధర్మపుం
జతురుడ వౌర! హైందవుల
జాతికిరత్నమవీవు గాంధిజీ!. 58

ఉ॥ ఆలయమందు విగ్రహము
నర్చనచేయుట తప్పటంచు వా
గ్జాలములొప్ప వంగకుల
శాస్త్రులు బ్రహ్మసమాజమెంతయుఁ
మేలని భారతీయులన
మేయముగాఁగను జేర్చుచుండఁబోఁ
జాలవ యమ్మతమ్మునకు
సత్యమెఱింగిన నీవు గాంధిజీ!. 59

—♦ స త్య ము ♦—

శా॥ సత్యమ్మెప్పుడు పాలనమ్ము సలుపన్
జన్మించితీవార సీ
సత్యాసక్తి జగమ్మునందొక హరి
శ్చంద్రున్ వహించెన్ భళీ!
సత్యస్ఫూర్తి యుతండు పెద్దయయి తా
సాగింప బాల్యమ్మునన్
నిత్యమ్మీవది యాచరించితివిగా?
నీకీడౌకో? గాంధిజీ!. 60

ఉ॥ బంగరుకంకణమ్ము ఋణ
బాధకునమ్మియు దాని దాచి వే
యంగను జాలకయ్యె కడు
నాగ్రహమందు నటంచెఱింగియున్
దొంగతనమ్ము ధైర్యగతి
తో వచియించి యతండు నిన్ను మె
చ్చంగను బాల్యపున్ దశన
సల్పితిసత్యపునిష్ఠ గాంధిజీ!. 61

ఉ॥ గొప్పపరీక్ష గెల్చినను
గోర్టున నిన్నొక న్యాయవాదిగా
నొప్పఁగరాదటంచు పలు
కొక్కటి గాఁగను నాఫ్రికాస్థలిన్
ముప్పగఁ దెల్లవారలు వి
మూర్ఖత నిన్నెదిరింప సైచి నే
రొప్పఁగఁ బోరి గెల్చితి వ
హా! యని శత్రులుమెచ్చ గాంధిజీ!. 62

ఉ॥ చేసిన తప్పులేరికిని
జెప్పరు మర్త్యులు భూతలమ్మునన్
వీసముఁదాపకీవొకఁడ
స్వీయచరిత్రమునందు మున్ను నీ
చేసిన తప్పులెల్లను వ
చించితి సత్యము వెల్లడించుటన్
నీసరివారలెందు ధర
ణిం జనియించిరె మున్ను గాంధిజీ!. 63

ఉ॥ హిందువులందు వర్ణముల
నెక్కుడు తక్కుడు లేవటంచు నా
చందము నాచరించుటకు
సమ్మతి బాపనకన్నె భార్యగా
పొందుమటంచు పుత్రునకుఁ
జేసితి పెండిలి దానిగాంచి లోఁ
గుంది సనాతనుల్ తెగడఁ
గొంకవు లేశమయేని గాంధిజీ!. 64

మ॥ తలగుడ్డం ధరియింపఁ దప్పనుచు న
ద్దానిం ధరింపంగ నీ
కులపున్ వారికి హక్కు లేదనుచు తాఁ
గోపంబుతో న్యాయ మూ
ర్తి లఘుత్వంబునఁ బల్క వీడక కడున్
ధిక్కారమీయాజ్ఞ హిం
దులకంచున్ జయమాఫ్రికాను గనవే?
తోషమ్ముతో గాంధిజీ!. 65

ఉ॥ హిందువు లాఫ్రికాస్థలిని
నెంతయుహీనత తెల్లవారిచేఁ
బొందుచు వారివీధులను
బోవుట కేనియు హక్కులేకయే
పొందెడి బాధ పంచములఁ
బొందఁగఁజేసిడి పాట్లకున్ ఫలం
బందుటెయంచు వర్ణముల
కారసి చెప్పితిమేలు గాంధిజీ!. 66

—♦ శా కా హా ర దీ క్ష ♦—

ఉ॥ సీమకు నేగువారలు రు
చింగని మాంసము మెక్కుచుండఁగా
నేమము నాల్గు వర్షములు
నిల్పఁగ నేర్చితి శాకభోజనం
బా మహియందుఁ దక్కుడయి
యొందఁగరాని యవస్థలిచ్చినన్
నీమది జంకులేకకడు
నెమ్మది నోర్చితివౌర! గాంధిజీ!. 67

ఉ॥ శాకపు భోజనమ్మదియు
సాధ్యముకావున నాంగ్లభూమిలో
ఆఁకలి కాల్పఁగాఁదొడఁగ
నానగరమ్మున నెన్నొ కోశములో
జీకటులందు గుర్తిమ్మరుట;
చీటికి మాటికి కొర్తత్తచోట్లకుం
బోఁకయు గల్గినట్ మెసవఁ
బోవవుమాంసము నీవు గాంధిజీ!. 68

శా॥ శాకాహార సమస్య యాంగ్లులకు ని
స్స్వార్థమ్ముగమైఁ జెప్పఁగా
శాకాహారుల సంఘముల్ నిలిపి మాం
సంబుం భుజింపఁగ కీ
డే కల్గుర్ గుణముండదంచు సభ లె
న్నేఁజేసి బోధించి యెం
తో కీర్తింగనఁ గల్గితో చదువు నం
దున్నట్టి యోగాంధిజీ!. 69

ఆర్తరక్షణము

ఉ॥ నాలవవంతు పంటగల
నాఁడును శిస్తు వసూలుచేయఁగా
మేలగునే విడుండనుచు
మేలిమి పల్కులు పల్క సుంతయుం
బాలకులొప్పకుండ నొక
మాటను రైతులనిల్పి "ఖేడ" లో
నేలికగెల్చి శిస్తానఁగ
కే జయమిచ్చితిగాదె? గాంధిజీ!. 70

ఉ॥ ఆకలిబాధచే కడు న
హమ్మదుబాదున ఫ్యాక్టరీలలో
వాకొనరాని బాధలను
బడ్డజనమ్ములు కూలి హెచ్చుగా
మాకిడుఁడన్న స్వాములకు
మానసమొక్కకయుండ సత్య దీ
క్షాకృతి నన్నముఁ విడిచి
యార్తులఁబ్రోచితివె నీవు? గాంధిజీ!. 71

— మిత్రప్రేమ —

చం॥ తిలకును దైవమంచును ను
తించుచు దేశజనాళులెంతయున్
గొలువఁగ నమ్మహామహుఁడు
కొల్చెను నిన్ను మహాత్మఁగాఁగ; భూ
వలయమునందు సాటియగు
వాఁడొక నాయకుఁడున్నె నీకు? నీ
వలిపిన సేవ దైవత నొ
సంగెను భూమిని మేలు గాంధిజీ!. 72

చం॥ తిలకొనరించు సేవలకు
దీర్చితిఁగాదె ఋణమ్మునెల్ల నా
కలుషములేని ప్రూతునకు
గౌరవమీయ "స్వరాజ్యకోశమున్"
నిలిపియుఁ గోటిరూప్యములు
నెమ్మివసూలొనరించియున్; నినున్
గలసిన మిత్రకోటి నొక
నాఁడును వీడవుగాదె? గాంధిజీ!. 73

ఉ॥ దేశవు బంధుఁడై జగతి
దీప్తినిగాంచిన చిత్తరంజనుం
డీశుని చెంతకేగఁగ న
హీనములైన తదీయసేవలం
దేశము శాశ్వతమ్ముగ ను
తింపఁగ హాస్పిటలొండు నిల్పి భూ
మీశ సమానుసప్పురుషు
నెంతయుఁ గొల్చితివీవు గాంధిజీ!. 74

మ॥ నినుభక్తింగడు గొల్చిరా నెహూరు లెం
తేఁగానవారిర్వురకా
మనమందెంతయుఁ బ్రీతితోఁగనుచు న
న్మానార్హ మాస్థానమం
దునుపంజాలితి; బాల నెహూ్రుఁగడు ము
ద్దుంగూర్చు బాల్యమ్ము నా
టని యధ్యక్షతనిచ్చి కాంగ్రెసను మిం
టం జేర్చితౌ గాంధిజీ!. 75

శా॥ రాజేంద్రుండతఁడెట్టి సత్యధనుఁడై
రాజిల్లెనోగాని దా
రాజై నీ హృదయాంతరిక్షమున సా
మ్రాజ్యంబు కావించుచున్
రాజిల్లెన్ గడు నప్పటేలు సమహా
రమ్యాకృతిన్ దాల్చుచున్;
పూజాపుణ్యము లెంతగా నలిపెనో
పూర్వమ్మునం గాంధిజీ!. 76

ఉ॥ వల్లభభాయి భక్తుఁడఁట
వహ్వారె యాతఁడు సర్వభూమికిన్
వల్లభుఁడౌటకుం దగిన
వాఁడగు నెల్లను నీదు చెల్మియుం,
గల్లయుఁ బాపమంటక జ
గమ్మును బ్రేముడిఁ గొల్చు చిత్తపుం
దెల్లఁదనమ్ము గల్గుటనె
దేవసమానసుమిత్ర! గాంధిజీ. 77

చం॥ సహజ విచక్షణత్వమును,
సాధుత, మైత్రియు, శాస్త్రవిత్త్వముం
బహుళ విధేయతాగుణము,
బంధుర సంఘబలమ్ము నొప్పునా
విహితుల యుత్తమార్గతను
బెండుగఁ ద్రోయుచు లంచగొండ్లకున్
బహుమతు లిచ్చు మిత్రులను
వారణచేయుమ నీవు గాంధిజీ!. 78

ఉ॥ త్యాగముచేసి జీవితము
నంతయు దేశముపొంటెనిచ్చు నీ
త్యాగుల రాజకీయముగ
హత్యలసేతురు తాము శైల్యకున్
ఏగియు సంపదల్కుడుగ
డింతురు కొందరు మిత్రులార! నీ
వా గణనీయులం దెలిసి
న్యాయమొనర్పు మహాత్మ! గాంధిజీ!. 79

ఉ॥ లంచములందువారికిదు
లక్ష్యమునేనియు సజ్జనాళిపై
నుంచమి సద్గుణమ్ములకు
నొగ్గమి నీదు స్వరాజ్యయజ్ఞపుఙ్
మంచిని ద్రుంచుబాపుజీ! యు
బద్ధము లాడుచు మిత్రులెట్లో నీ
పెంచిన చెట్టుద్రుంచుదురు
వేఁగనులంగను వారి గాంధిజీ!. 80

చం॥ జననికి గల్గుప్రేమ మది
చాలదు వల్లభభాయి ప్రేమకుం
చును వచియించితీవతని
శుద్ధపుఁబ్రేమ మదెంతో? దానిచే
నినుహరియింప నేతపము
నీయెడఁజేసెనో? ధన్యమూర్తి నా
తని మది నెంతఁగావలతో
ధర్మవిచార! మహాత్మ! గాంధిజీ!. 81

ఉ॥ భారతదేశ సేవకయి
బాధలు పెక్కులు చెందినమ్మ; శృం
గార కవిత్వ సంపదలు
క్రాలెడు పూజ్య; తపమ్మునందు నిన్
జేరువనుండి సేవలు ర
చించు సరోజిని భాగ్యమెందు నె
వ్వారలు పొందనేర్తురోకో?
భారతభూమిని నేఁడు గాంధిజీ!. 82

—♦ స్వ రా జ్య దీ క్ష ♦—

ఉ॥ భారతికిన్ స్వరాజ్యమది
ప్రాప్తము కాకయుండ నాశ్రమం
బేరహిఁ జేరనేర్తునని
యేగ వహమ్మదుబాదునాఁగ నొ
ప్పారు స్వపట్టణంబునకు
అక్కట సీదగు శ్రద్ధకెప్డు చే
కూరునొ సిద్ధి ధర్మమున
కున్ నిజభూమి త్యజింతె! గాంధిజీ!. 83

అభయము

ఉ॥ భారతదేశమున్ విడిచి
పశ్చిమఖండము వోవుటద్ది త
ప్పౌర క్షమింపఁజాలమని
యాంగ్ల తలమ్మునుండి రాఁగనే
నేరముగాఁ గులాధిపులు
నేస్తుల, నింట భుజించినట్టి య
వ్వారల క్రూరులౌచు వెలి
వైవఁగ జంకవ నీవు గాంధిజీ!. 84

విద్యాభ్యాసము

మ॥ పరదేశమ్మున కేగి విద్యగొనుచో
బారిష్టరాపాంటె న
ల్లరు సారాయము నాపరీక్షవిధి చె
ల్లన్ జేయఁగా ద్రాగుచుం
దురు తామిర్వదినాల్గుసారులది ని
న్నున్ సోకదాయెన్ మహా
స్థిరబుద్ధింగడు బాల్యమందె గనుటన్
సిద్ధార్థుఁడా! గాంధిజీ!. 85

మ॥ బడికెల్లప్పుడు వేళతప్పకయు పో
వన్ సర్వ పాఠమ్ములం
గడుశ్రద్ధం బఠియించుటన్; గురువులం
గావించు మర్యాద నే
బడిపిల్లందును నీడుఁగాఁ గలఁడె?; సం
భావింపఁగా బోధకుల్
కడు కీరింబడి నాటనుండి కనవే?
గణ్యాగ్రణీ! గాంధిజీ!. 86

చం॥ చినతనమంద యాంగ్లమున
శిక్షణమందెడు వేళ పాఠశా
ల నిను పరీక్షయందు “గెటి”
లన్ పదముం బలకన్ లిఖింపు మ
న్నను దోసఁగున్ రచింప కను
ణం గురుఁడారసి పక్కవాని వ్రా
తను గని దిద్దఁగోరనది
తప్పనవే? ఋతమూర్తి! గాంధిజీ!. 87

కారుణ్యము

ఉ॥ కట్టఁగ బట్టలెందఱకు
కల్గమిఁ జూడమటంచు ప్రేమతో
నట్టి జనాళి కష్టముల
యందొకపాలును బొంద నిందుఁగా
బట్టను గట్టమాని జన
వంద్యుడ! జానువుదాఁక నంతకే
కట్టఁదొడంగితీకరుణ
కల్గునె యన్యులనెందు? గాంధిజీ! 88

చం॥ కరుణను "ఖేడ" బ్రోచితివి
కాదె? నెటాలున భారతీయులం
గరుణను రక్షసేసితివి;
క్షామములంబడి మ్రగ్గుభారతిం
గరుణను స్వార్థముఁ విడిచి
కావఁదలంచితి రేఁబవళ్ళు దు
స్తరమగు కష్టమంది; నిను
దైవమనంగను రాదె? గాంధిజీ! 89

—♦ బ్రహ్మచర్యము ♦—

చం॥ నలువది వత్సరమ్ములయి
నం తుదిఁదాఁకఁకమున్న సేమపుం
బలిమిని బ్రహ్మచర్యమును
వాస్తవరీతిగ నాచరింపఁగాఁ
దలఁచి మహర్షులేని తలఁ
దాల్పఁగ జంకిన యా వ్రతమ్ము నే
ర్పలరఁగ నాచరించితి వ
హా! ఋషులీడొకో నీకు? గాంధిజీ!. 90

—♦ ఖద్దరు ప్రబోధము ♦—

చం॥ తనగృహమందు నన్నమును
తా నెటువండునో సాధ్వి; యట్టులే
తనగృహమందు భర్తయును
ధర్మసతీమణి నూలువడ్కి గు
డ్డను తమ మానరక్షణకు
డాంబికవృత్తిని నిత్యసృష్టి స
ల్పనగునటంచు ధర్మమును
బల్కితివెల్లరు మెచ్చ గాంధిజీ!. 91

ఉ॥ రాటపుబట్ట యూయెను ధ
రాతలమందుఁ బవిత్రవస్తు వీ
నాటను దేశమందు జన
నాయకులెల్లరు వారిబట్టకున్
రాటముమీఁద నూలును క
రమ్ము ముదమ్మునఁ దీయుచుందురీ
రాటపు ధర్మమున్ నిలుపఁ
గల్గునె యన్యుఁడు భూమి? గాంధిజీ!. 92

—♦ నిష్కామ సేవ ♦—

మ॥ ధనకాంక్షంగొని పెద్ద వైద్యవరు లే
ధర్మార్థమై వైద్యముం
బొనరింపం దలపోయకుండఁ గడు నే
ర్పున్ దాల్మియున్ మీఱఁగా
జని రుస్తుంజి సువైద్యశాలఁ గడు ని
స్స్వార్థుండవై న్యాయవా
దన మందుండియు సేవసేసితివి ని
త్యంబున్ గడున్ గాంధిజీ!. 93

ఉ॥ ప్లీడరులెందు పోరులను
బెంచుచునుందురు నీవో లాభముల్
పాడయినట్టి క్లయింటులకు
బంధురలాభముగాఁగ నొడ్లతోఁ
గూడిక కల్గఁజేయుచును
గోర్టులకెక్కకయుండఁ జేతు వె
వ్వాఁడగు న్యాయవాదులను
వారల నీకును నీడు? గాంధిజీ!. 94

అహింసాచరణము

మ॥ నిను ప్రాణమ్ములు తీయగాఁదలచి క్రాం
తిం తెల్లవారాఫ్రికా
వనిలో స్టీమరునుండి కాలిడఁగనే
ప్రాణాలకై వచ్చి చం
ప నెదుర్కొన్నను దూషణల్ సలుపకే
ప్రాణార్థమైయేని హిం
సను కావింపకె చోపుసైపవె? యహిం
సా మూర్తివా! గాంధిజీ!. 95

ఉ॥ నీ సుగుణమ్ములం దెలిసి
నిన్నును బ్రోవఁగ బుద్ధిపుట్టి పో
లీసులనేలు నా సుపరి
డెంటు సతీమణి చంపకుండ న
డ్డై సుతుఁ దల్లియుంబలె మ
హా దయఁ బ్రోవకయున్న ప్రాణముల్
తీసెడివారె; దైవముగ
తిఱగద దక్కితివీవు? గాంధిజీ!. 96

ఉ॥ భారతభూమి రక్షణము
భావమునందలపోసి దైవమా
తీరున నా సతీమణిని
దెచ్చి నినుఁ బొదివించి నీ యుహిం
సారతి—భారతస్థలిని
సాకెదురక్షను—రక్షఁ జేసెఁగా
కేరపుడా మహాజనము
నెల్లనెదిర్చి జయింత్రు? గాంధిజీ!. 97

—♦ లోకపూజ్యత ♦—

ఉ॥ ఆఱుగు ఖండముల్ నిను మ
హాత్మునిగాఁగను నొప్పె; నేఁడు శృం
గారపుజ్యోతియో యనఁగ
గ్రాలుచునుందువ యెల్లభూమికిం
గూరుచు చంద్రుఁబోలి; జన
కోటుల కెల్లను నీవరత్నమన్
కీరితిఁ గాంచితో; జగతి
కిన్ బ్రథమార్యుఁడవైతి గాంధిజీ!. 98

ఉ॥ బుద్ధుడతండు భారతిని
బుట్టి జగమ్ముల కెల్లజ్యోతియై
బోద్ధయు దైవమన్ గణనఁ
బొందెను నీవును నేటికాలపున్
బుద్ధుఁడవై యహింసయది
బోధనమున్ బొనరించి మేల్క్రియా
పద్ధతి నాచరించి బహు
వంద్యుఁడవైతివి మేలు! గాంధిజీ!. 99

మ॥ అవతారంబని హిందువుల్ కొలువ నీ
దా బుద్ధరూపంబు బౌ
ద్ధవరుల్ మెచ్చఁగ క్రీస్తు రూపమని స
త్యస్ఫూర్తితో నెంచి క్రై
స్తవులాడఁగఁగదు పుణ్యమూర్తివనుచున్
ధర్మాత్ములౌ ముస్లిముల్
స్తవముం జేయఁగ లోకపూజ్యతను చెం
దం జాలితౌ! గాంధిజీ!. 100

ఉ॥ వ్రాసితి సజ్జనాశ్రితుఁడ
రాఘవచంద్రుఁడ; భారతంబునన్
వ్యాసమహర్షి చెప్పఁగను
వ్రాసినవాఁడను మూఁడు పర్వముల్;
నీ సుగుణ ప్రపంచమున
నీ శతకమ్మున నేర్చినంత నే
వ్రాసితి భూమికిం దెలుపు
వాంఛ జనించుటఁ జేసి గాంధిజీ!. 101

విషయ సూచిక.

ఈ గ్రంథకర్తచే రచింపబడిన యితరగ్రంథములు.

ముంటాజుమహలు (నవల) బి. ఎ. కు టెక్ట్సు	1-4 0
విజయనగరసామ్రాజ్యము (రు. 500 ల బహుమతి నవల. ఇంటరుమీడియేటుకు టెక్ట్సు)	1-0 0
అష్టాదశమహాపాపియగు బ్రాహ్మణునితో సాహిత్య నిరాకరణమొనర్పుము 700 పుటలు	2-4-0
గాంధిభారతరత్నములు (500 పద్య)	0-10-0
గాంధిజీ శతకము (పద్య)	0-5-0
వల్లవిలక్క తెల్లనగునా? (పద్య)	0-2-0
గాంధిజీ జీవితము	0-12-0
నెహ్రూజీ జీవితము	0 10-0
చిత్తరంజనదాసు జీవితము	0-8-0
సుభాషచంద్రబోసు జీవితము	0-8-0

గాంధిమహాభారతము (పద్య. వేదవ్యాసుఁడు చెప్పినది.)
(1) విరాట (2) "బ్రాహ్మణవక్క" (3) ఉద్యోగపర్వములు
(అచ్చులో ఉన్నవి.)

పిల్లల గ్రంథములు.

గాంధిజీకథలు మొ॥ భా॥	0-3-0
డిటో రెం॥ భా॥	0-5-0
నెహ్రూజీకథలు మొ॥ భా॥	0-4-0
డిటో రెం॥ భా॥	0-5-0